## క్లుప్తంగా

### భాగ్యలక్ష్మి పేరంటాలకు పూజలు



భాగ్యలక్ష్మి పేరంటాలకు పూజలు చేస్తున్న భక్తులు

జి.సిగడాం: వెంకయ్యపేట గ్రామంలోని భాగ్యలక్ష్మి పేరంటాలు ఆలయ ప్రతిష్టా మహోత్సవాల్లో భాగంగా రెండోరోజైన శుక్రవారం ప్రత్యేక పూజలు జరిగాయి. అధికసంఖ్యలో భక్తులు పాల్గొని పేరంటాలను దర్శించుకున్నారు. జెడ్పీటీసీ సభ్యుడు కాయల రమణ, విశాఖ 42వ వార్డు కార్పొరేటర్ అల్లి శ్రీనివాసరావు, కాపు సంఘం అధ్యక్షులు పులపా రవీంద్రనాద్ ఠాగూర్, వెంకటేష్, స్థానిక సర్పంచ్ మావిడి శ్రీనివాసరావు పేరంటాలకు ప్రత్యేక పూజలు చేశారు. కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఉత్సవాల్లో భాగంగా ఎందువపేట, వెంకయ్యపేటలో భక్తులకు అన్నదానం చేశారు.

### విద్యార్థులకు ప్రోత్సాహకం అందజేత



నగదు బహుమతి అందజేస్తున్న దృశ్యం

గార: గతేడాది పదో తరగతి ఫలితాల్లో ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు శుక్రవారం ప్రోత్సాహకం అందజేశారు. శ్రీకూర్మం పంచాయతీ దువ్వపేట గ్రామం బావ సరోజిని చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో నగదు అవార్డులను అందించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన కోనాడ వసుశ్రీ ప్రథమ స్థానం సాధించడంతో రూ.2 వేలు. ద్వితీయ స్థానంలో నిలిచిన వంతరాపు స్వాతికి రూ.1,500 నగదు బహుమతులను అందజేశారు. సభ్యులు జె.శ్రీనివాసరావు, దామోదరరావు, నక్క సుశీల తదితరులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్సీ అభ్యర్థి మాధవ్ ప్రచారం



ఎన్నికల ప్రచారంలో మాధవ్ తదితరులు

రణస్థలం: ఉత్తరాంధ్ర పట్టభద్రుల బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి పి.వి.ఎన్. మాధవ్ పైడిభీమవరం పారిశ్రామిక వాడలో శుక్రవారం ప్రచారం నిర్వహించారు. డాక్టర్ రెడ్డీస్ లేబరేటరీ, అరబిందో ఫార్మా పరిశ్రమలో ప్రచారం నిర్వహించి మొదటి ప్రాధాన్యత ఓటును తనకు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఎస్.ఈశ్వరరావు, బొబ్బిలి శ్రీను, గొర్లె శ్రీహరి తదితరులు ఉన్నారు.

### శిల్పికి సన్మానం



అప్పలరాజు దంపతులను సన్మానిస్తున్న గ్రామపెద్దలు

ఎచ్చెర్ల క్యాంపస్: పూడివలస సీతారామ ఆలయ పునఃనిర్మాణంలో ప్రతిభను కనబర్చిన శిల్పి గొలివి అప్పలరాజును గ్రామస్తులు అభినందించారు. ఆలయ 54వ వార్షికోత్సం సందర్భంగా శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు ఆయన్ని సన్మానించారు. పీఏసీఎస్ అధ్యక్షుడు సనపల నారాయణరావు, సర్పంచ్ జరుగుళ్ల కృష్ణమూర్తి, ఎంపీటీసీ సభ్యుడు సూర వెంకటరమణ పాల్గొన్నారు.

### రక్త గ్రూపు నిర్ధారణ పరీక్షలు



బ్లడ్ గ్రూప్ ఫలితాలు విద్యార్థులకు అందజేస్తున్న రెడ్ క్రాస్ సిబ్బంది

ఎచ్చెర్ల క్యాంపస్: ఎచ్చెర్లలోని వెంకటేశ్వరా పాలిటెక్నిక్ కళాశాలలో రె సిబ్బంది శుక్రవారం రక్త గ్రూపు నిర్ధారణ పరీక్షలు విద్యార్థులకు నిర్వహించారు. రిపోర్టులను వారికి తెలియజేశారు. ఈ ప్రక్రియ వల్ల అత్యవసరాల్లో రక్తదానం, రక్త స్వీకరణకు అవకాశం లభిస్తుందని సిబ్బంది వివరించారు. 278 మందికి బ్లడ్ గ్రూపింగ్ చేశారు. అలాగే ఎచ్చెర్ల అంబేడ్కర్ గురుకుల బాలికల పాఠశాలలో జూనియర్ రెడ్ క్రాస్ ప్రాధాన్యత, సభ్యత్వంపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. సిబ్బంది నాగజ్యోతి, వెంకటరమణమూర్తి పాల్గొన్నారు.

# శివరాత్రి ఉత్సవాలకు సర్వం సిద్ధం



శ్రీకాకుళం కల్చరల్: ప్రత్యేక అలంకరణలో ఉమారుద్రకోటేశ్వర స్వామి



లావేరు: కల్యాణ రాట వేస్తున్న దృశ్యం



శ్రీకాకుళం కల్చరల్: అలంకరణలో నక్కవీధిలో ఉన్న ఉమాజఠలేశ్వరస్వామి



లావేరు: సిద్ధమైన మురపాకలోని శివాలయం

శ్రీకాకుళం కల్చరల్: శివరాత్రి సందర్భంగా పలు ఆలయాలలో ఏర్పాట్లు పూర్తిచేశారు. స్థానిక మొండేటివీధిలోని జీవేశ్వరాలయంలో భారీ ఏర్పాట్లు చేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు తెలిపారు. శుక్రవారం అర్ధరాత్రి నుంచి పూజలు నిర్వహిస్తామన్నారు. శనివారం స్వామివారిని నందివాహనంపై ఊరేగింపుగా ఏడురోడ్ల కూడలికి తీసుకువస్తామన్నారు. అదేసమయంలో ఉమారుద్రకోటేశ్వర స్వామి ఊరేగింపు భీమేశ్వరాలయం ఊరేగింపు ఒకేచోటకు చేరడం ఆనవాయితీ అన్నారు. భక్తులకు ఉచిత ప్రవేశం కల్పిస్తామన్నారు. టెంట్లు, క్యూలైన్లు ఏర్పాటు చేస్తున్నామని, వాటర్ ప్యాకెట్లు, ఉచిత ప్రసాద వితరణ చేస్తామన్నారు. అర్చకులు గందం ఉమామహేశ్వరరావు, వేంకటరావు, కమిటీ సభ్యులు టి.రవీంద్ర, బి.లక్ష్మణరావు, బస్వా రవి, పైల చంద్రశేఖర్, జి.కొర్లయ్య, సి.హెచ్.గాంధీ, వై.ప్రసాద్, చంద్రశేఖరరావు పాల్గొన్నారు. అలాగే లలితాదేవి శివకామేశ్వరాలయంలో మహా శివరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు షిర్డీ సాయి సేవా సంఘం కమిటీ సభ్యులు తెలిపారు. శనివారం ఆలయ వార్షికోత్సవం కూడా జరుగుతుందన్నారు. అభిషేకాలు, కోలాటం, పల్లకీలో స్వామివారి ఊరేగింపు జరుగుతుందన్నారు. గుజరాతిపేట నాగావళి తీరంలోని పోతులూరి వీరబ్రంహేంద్ర స్వామివారి మంఠంలో మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా గోవిందమాంబ సమేత వీరబ్రంహేంద్ర స్వామివారి కల్యాణోత్సవాలు జరుగుతాయని మఠనిర్మాణ భక్తమండలి ప్రతినిధులు తెలిపారు. గోవిందనగర్ కాలనీలోని రాజరాజేశ్వరీ దేవాలయంలో రాజరాజేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు జరుగుతాయని ఆలయ ధర్మకర్త మొదలవలస ఉషారాణి, జగన్మోహనరావు దంపతులు తెలిపారు.

**శివాలయాలు ముస్తాబు**

లావేరు: శివరాత్రి ఉత్సవాల కోసం మండలంలోని శివాలయాలు సుందరంగా ముస్తాబయ్యాయి. పూజల కోసం వచ్చే భక్తులుకు అసౌకర్యాలు కలగకుండా కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేశారు. లావేరు, బెజ్జిపురం, వెంకటాపురం, బొడ్డపాడు, మురపాక, బుడతవలస, అదపాక, కొత్తకోట, పాతకుంకాం, బుడుమూరు, కొత్తరౌతుపేట, గురుగుబిల్లి, ఆరంగిపేట గ్రామాల్లోని శివాలయాలకు రంగులు వేసి ముస్తాబు చేశారు. కొన్ని శివాలయాల వద్ద ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేశారు.

**భక్తిశ్రద్ధలతో శివరాత్రి ఉత్సవాలు**

లావేరు: అప్పాపురం గ్రామంలోని కాశీవిశ్వేశ్వర స్వామి ఆలయం వద్ద శివరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా ఆలయం వద్ద కల్యాణ రాట వేసే కార్యక్రమం శుక్రవారం జరిగింది. అర్చకులు, ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. గ్రామంలో మూడు రోజులు శివరాత్రి ఉత్సవాలను నిర్వహించడం ఆనవాయితీ అన్నారు. శనివారం ఆలయంలో రుద్రాభిషేకాలు, లింగోద్భవ, రుద్రహోమం, పార్వతీపరమేశ్వరుల కల్యాణం, తిరువీధి ఉంటుందన్నారు. 19వ తేదీన భక్తులకు అన్నదానం చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో అప్పాపురం సర్పంచ్ జగ్గురోతు నాగరత్నం పాల్గొన్నారు.

## బాధితులకు ప్రభుత్వ సాయమందించాలి



గున్నేశ్వరరావుకు ఆర్థిక సహాయం అందజేస్తున్న డీపీ దేవ్

శ్రీకాకుళం అర్బన్/శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): శ్రీకాకుళం పట్టణం రెల్ల వీధిలో గల రెల్ల గున్నేశ్వరరావు ఇల్లు అగ్ని ప్రమాదానికి గురైందని, తక్షణమే ప్రభుత్వం అతనికి సహాయం అందించాలని విశ్రాంత రెవెన్యూ సంఘ ప్రతినిధి, జిల్లా శ్రీశయన సంక్షేమ సంఘం నాయకులు డి.పి.దేవ్ అన్నారు. గున్నేశ్వరరావు కుటుంబ సభ్యులను దేవ్ శుక్రవారం ప్రమార్శించి రూ.2000 ఆర్థిక సహాయం అందించారు. అలాగే రాష్ట శ్రీశయన సాధికారిక అధ్యక్షుడు పట్నాల వెంకటేషు బాబు పంపించిన రూ.3000 ఆర్థిక సహాయం గున్నేశ్వరరావు కుటుంబ సభ్యులకు అందజేశారు. బాధిత కుటుంబ సభ్యులకు జిల్లా శ్రీశయన సంఘం తరపున ప్రమాదం జరిగిన వెంటనే రూ.4000 ఇచ్చి ఆదుకున్నారన్నారు. సంఘ ప్రతినిధులు మండల మన్మధరావు, ఎక్స్ అఫీషియో అధ్యక్షుడు గుజ్జల శాంతేశ్వరావు, ఉపాధ్యక్షుడు ఇగ్రి ఆదినారాయణ, కోశాధికారి పోలాకి చిన్నారావు, కేంద్ర శ్రీశయిన నాయకులు వంగా మహేష్‌దేవ్, రాష్ట ప్లానింగ్ మరియు అడ్మినిస్ట్రేషన్ కార్యదర్శి చింతనిప్పుల రాజేంద్ర, జిల్లా శ్రీశయన ఉద్యోగ సంఘం అధ్యక్షుడు బాణాల కృష్ణారావు, వర్కింగ్ ప్రెసిడెంట్ జాక శ్యామ్, సహాయకార్యదర్శి మర్రి యోగేశ్వరరావు, శ్రీశయన క్రియాశీలక సభ్యులు గుజ్జల కృష్ణారావు, రెల్ల గోపి, బంటుపల్లి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలని వినతి

గార: ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని తహసీల్దార్ సనపల సుధాసాగర్‌కు ఏపీటీఎఫ్ నాయకులు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. రాష్ట నాయకత్వం పిలుపు మేరకు కొంతసమయం నిరసన చేపట్టారు. సీపీఎఫ్ రద్దు చేయడం, 12వ వేతన సవరణ సంఘం నియామకం, పెండింగ్ డీఏలు, రుణాలు విడుదల వంటి అంశాలను పరిష్కరించాలని జిల్లా కార్యదర్శి వెంకుమహంతి నవీన్‌కుమార్ అన్నారు. చిట్టి త్రినాథరావు, వాసుపల్లి రామారావు, కందివలస రామారావు, కంచరాన గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.




తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

## సుధాకర్‌ను అధిక మెజారిటీతో గెలిపిద్దాం



వల్లభరావుపేటలో ప్రచారం చేస్తున్న నాయకులు

రణస్థలం: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌ను అధిక మెజారిటీతో గెలిపించాలని పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిన్నింటి సాయికుమార్ కోరారు. వల్లభరావుపేట, కొచ్చెర్ల, జీరుపాలెం, అల్లివలస, కోటపాలెం, పాతర్లపల్లి, దేరసాం, వెంకటరావుపేట, కొవ్వాడ, ఎన్.జి.ఆర్.పురం, మరువాడ, చిల్లపేటరాజాం, నెలివాడ, పిషిని పంచాయతీల్లో శుక్రవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వచ్చే నెల 13వ తేదీన జరగబోయే ఎన్నికల్లో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బలపర్చిన సుధాకర్‌కు మొదటి ప్రాధన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. అనంతరం ప్రచార పత్రికలను పంచిపెట్టారు. కార్యక్రమంలో రణస్థలం జెడ్పీటీసీ సభ్యుడు టొంపల సీతారాం, పార్టీ నాయకులు చిల్ల వెంకటరెడ్డి, మైలపల్లి కామరాజు, మహంతి పెదరామినాయుడు, అయా పంచాయతీల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి



మాట్లాడుతున్న ఈయూ రాష్ట్ర కార్యదర్శి పి.భానుమూర్తి

శ్రీకాకుళం అర్బన్: విజయనగరం జోన్ పరిధిలోని ఆరు జిల్లాల్లో 19 ఆర్టీసీ డిపోల్లో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ఆర్టీసీ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పి.భానుమూర్తి డిమాండ్ చేశారు. శుక్రవారం విజయనగరంలోని సీపీఐ కార్యాలయం అమర్‌భవన్‌లో ఆర్టీసీ ఇయూ జోనల్ స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జోన్ పరిధిలో ఉన్న పలు అంశాలపై చర్చించి పలు కార్యక్రమాలు చేయడానికి తీర్మానించినట్లు పేర్కొన్నారు. ఈ నెల 18, 19 తేదీలలో జోన్ పరిధిలోని ఆర్టీసీ ఉద్యోగులంతా ఎర్ర బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరుకావాలని, 20దీన డీపీటీవో కార్యాలయ ఆవరణలో జోన్‌లో ఉన్న అన్ని ఆర్టీసీ డిపోల ఉద్యోగులు సామూహిక ధర్నా నిర్వహించాలని, 27, 28 తేదీలలో రెండు రోజుల ప్రింటెడ్ బ్యాడ్జీలతో నిరసనలు తెలియజేయాలని, మార్చి 1 నుంచి ఈడీ కార్యాలయం వద్ద జోన్ వ్యాప్తంగా ఉద్యోగులతో మహా ధర్నా చేయాలని, 7న జోన్‌లో నడుస్తున్న ఓటీ సర్వీసులను డ్రైవర్, కండక్టర్లు బహిష్కరించాలని నిర్ణయించినట్లు భానుమూర్తి తెలిపారు. సమావేశంలో జోన్ ఈయూ అధ్యక్ష, కార్యదర్శులు కె.జె.సుధాకర్, బి.కె.మూర్తి, నాయకులు కె.జె.శుభాకర్, శ్రీకాకుళం జిల్లా పరిధిలోని సంఘ నాయకులు పాల్గొన్నారు.

### పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి



పోతయ్యవలసలో అవగాహన కల్పిస్తున్న దృశ్యం

లావేరు: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వైద్య సిబ్బంది ప్రజలకు సూచించారు. మండలంలోని అన్ని పంచాయతీల్లో శుక్రవారం డ్రైఫైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, వైద్య సిబ్బంది పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు.

### భూ సమస్య పరిష్కరించాలని వినతి

జి.సిగడాం: తమ గ్రామాల్లో మడ్డువలస కాలువ కోసం భూసేకరణ చేయగా.. మిగిలిన భూములకు సంబంధించి రైతుల పేరున ఒన్-బీ రావడం లేదని నాగులవలస, పెంట, మద్రివలస, సీతంపేట గ్రామ సర్పంచులు బత్తుల వెంకటకృష్ణారావు, పున్నాన అక్కలనాయుడు, విక్రం కోటిబాబు, గేదెల మల్లిబాబులు చెప్పారు. ఈ మేరకు తహసీల్దార్ పప్పల వేణుగోపాలరావును శుక్రవారం కలిసి సమస్యను విన్నవించుకున్నారు. దీంతో పదేళ్లుగా రైతులంతా ఇబ్బందులు పడుతున్నామన్నారు. మిగులు భూములను రైతులకు అప్పగించాలని కోరారు. దీనికి తహసీల్దార్ బదులిస్తూ.. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న భూ సర్వేలో సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. డిప్యూటీ తహసీల్దార్ నాయుడుగారి నిర్మల, భూసర్వే డీటీ బి.హనుమంతరావు, ఆర్ఐ రామచంద్రరావు ఉన్నారు.

## ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు



నృత్యాలతో అలరిస్తున్న విద్యార్థులు

శ్రీకాకుళం న్యూకాలనీ: శ్రీకాకుళం ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాలలో కెమిస్ట్రీ విభాగం పీజీ ఆర్గానిక్ కెమిస్ట్రీ విద్యార్థులు ఫ్రెషర్స్ డే వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ప్రథమ సంవత్సరంలో చేరిన విద్యార్థులకు ద్వితీయ సంవత్సరం విద్యార్థులు స్వాగతం పలికారు. జూనియర్స్, సీనియర్స్ విద్యార్థులు సాంస్కృతి కార్యక్రమాలతో అదరగొట్టారు. పీజీ కోర్స్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్.రామకృష్ణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ ఎం.వి.సత్యనారాయణ ముఖ్యతిథిగా హాజరయ్యారు. జూనియర్స్, సీనియర్స్ అనే తారతమ్యం లేకుండా స్నేహభావంగా మెలగాలని ఆకాంక్షించారు. కళాశాల క్రమశిక్షణకు మారుపేరని, వలువలతో కూడిన విద్యను అందిపుచ్చుకోవాలని సూచించారు. డాక్టర్ ఎస్.రామకృష్ణ మాట్లాడుతూ జిల్లాలో మరెక్కడా లేనివిధంగా శ్రీకాకుళం ఆర్ట్స్ కళాశాలలో పీజీ కోర్సుల్లో విద్యార్థులు చేరుతున్నారని గుర్తుచేశారు. కళాశాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

### సమగ్ర సర్వేతో రైతులకు మేలు

లావేరు: సమగ్ర భూముల సర్వేతో రైతులకు ఎంతో మేలని పోతయ్యవలస సర్పంచ్ కొంపెల్ల అప్పన్న అన్నారు. సమగ్ర భూముల సర్వేలో భాగంగా శుక్రవారం గ్రౌండ్ వెలిడేషన్ జరిగింది. కొత్తకోట, పెదలింగాలవలస సచివాలయాల సర్వేయర్లు రెతుల నుంచి నుంచి వివరాలు సేకరించారు.

### వివాహిత ఆత్మహత్యాయత్నం

శ్రీకాకుళం క్రైమ్: శ్రీకాకుళం ఒకటో పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలో దమ్మలవీధి సమీపంలో బోడెమ్మకోవెల వద్ద నివాసముంటున్న ఓ వివాహిత వాస్మాల్ నూనె తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు ఎస్ఐ గణేష్ శుక్రవారం తెలిపారు. 2022 మేలో దమ్మలవీధికి చెందిన పి.యుగంధర్‌తో ఈమెకు వివాహమైంది. ఇద్దరు ఆడపడుచులకు వివాహమైనా భర్త ఇంటి వద్దే ఉండటం, వారి మాటలే వింటూ తనను పట్టించుకోకపోవడం భరించలేక ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. బాధితురాలిని కుటుంబ సభ్యులు రిమ్స్‌కు తరలించినట్లు చెప్పారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## ఆత్మహత్యలు లేని సమాజం ఏర్పడాలి




మాట్లాడుతున్న ప్రధానోపాధ్యాయులు హరికృష్ణ

ఎచ్చెర్ల: ఆత్మహత్యలు లేని సమాజం ఏర్పడాలని ధర్మవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పి.హరికృష్ణ అన్నారు. ధర్మవరం శాఖాగ్రంథాలయం 11వ వార్షికోత్సవం సందర్భంగా పరిషత్ పాఠశాల విద్యార్థులకు ఆత్మహత్యల నివారణపై అవగాహన సదస్సు శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆత్మహత్య చేసుకునే ముందు ఆలోచించాలన్నారు. ఒత్తిడి నుంచి బయటపడే మార్గాలను అన్వేశించాలన్నారు. భర్త వేధింపులు భరించలేక భార్య, పరీక్షలో ఉత్తీర్ణత సాధించలేక విద్యార్థులు, ప్రేమ విఫలమైందని ప్రేమికులు, జీవితంలో విరక్తి కలిగిన ఓ నిరుద్యోగి ఇలా ఎంతోమంది ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని.. ఇది ఎంతమాత్రం మంచిదికాదన్నారు. భారత మాజీ క్రికెటర్ యువరాజ్ సింగ్ పడిన శ్రమ, క్యాన్సర్ వచ్చిన తరువాత ఆయన ఒత్తిడి నుంచి బయటపడిన విధానాన్ని విద్యార్థులకు తెలియజేశారు. ఆత్మహత్య ఆలోచన వచ్చినప్పుడు ఒకటి నుంచి పది అంకెలు లెక్కపెడితే బయటపడే అవకాశం ఉందన్నారు. పుస్తకాలు చదవడం ద్వారా ఒత్తిడి తగ్గుతోందన్నారు. అనంతరం వక్తృత్వ పోటీల్లో గెలిపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో పీడీ జి.శ్రీనివాసరావు, గ్రంథాలయ అధికారి మలిపెద్ది చంద్రశేఖరరావు, , పూర్వ హెచ్ఎం రఘునాథరావు, అధ్యాపకులు మేడూరి ప్రసాదరావు, అల్లంశెట్టి ఉమామహేశ్వరరావు, గ్రంథాలయ సహాయకుడు బి.సూర్యనారాయణ పాల్గొన్నారు.

## ఏఐవైఎఫ్ మండల శాఖ ఏర్పాటు



సమావేశమైన మండలశాఖ సభ్యులు

రణస్థలం: అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) మండల శాఖను ఏర్పాటు చేసినట్టు జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు తెలిపారు. కొవ్వాడ గ్రామంలో మండల శాఖ సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రానికి ప్రత్యేక హోదా రావడంతోపాటు, విభజన హామీలు అమలైతే పరిశ్రమలు వచ్చి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు. కొవ్వాడలో అణు విద్యుత్ పార్కు ఏర్పాటు చేస్తే పర్యావరణ ఇబ్బందులు తలెత్తుతాయన్నారు. ఏఐవైఎఫ్ మండల అధ్యక్షుడిగా మైలపల్లి సతీష్, కార్యదర్శిగా చీకటి వేణు, సహాయ కార్యదర్శులుగా మైలపల్లి సత్యం, రాముడు, ఉపాధ్యక్షుడిగా ఎం.ఎర్రయ్య, సభ్యులుగా ఎం. పోలయ్య, ఎం.అప్పన్న, లక్ష్మణ, పెంటారావు ఎన్నికయ్యారు.

## ఎరువుల దుకాణాల్లో తనిఖీలు



జి.సిగడాంలోని ఎరువుల దుకాణంలో రికార్డులు పరిశీలిస్తున్న అధికారులు

జి.సిగడాం: నకిలీ ఎరువుల విక్రయాలను అరికట్టేందుకు ఎప్పటికప్పుడు గొడౌన్లపై దాడులు నిర్వహిస్తున్నామని వ్యవసాయశాఖ జేడీ కార్యాలయం ఏడీఏ బగ్గ రజనీ, మండల వ్యవసాయ అధికారి వై.శారద అన్నారు. సర్వేశ్వరపురం, వాండ్రంగి, జి.సిగడాం గ్రామాల్లోని ఎరువుల దుకాణాలను శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇప్పటికే పలు ఎరువుల గొడౌన్లపై దాడులు నిర్వహించామన్నారు. ప్రభుత్వం సరఫరా చేస్తున్న ఎరువుల రకాలు, స్టాకు, విక్రయాల రికార్డులను సక్రమంగా నిర్వహించాలన్నారు. రైతులు కొనుగోలు చేసే ఎరువులకు విధిగా రశీదు అందజేయాలని సూచించారు. అగ్రికల్చర్ అసిస్టెంట్లు అలుగోలు లక్ష్మీనారాయణ, సంతోష్ ఉన్నారు.

## పక్కాగా ఎన్నికల కోడ్ అమలు



మాట్లాడుతున్న వేణుగోపాలరావు



రణస్థలం: మాట్లాడుతున్న కిరణ్‌కుమార్

జి.సిగడాం: శాసన మండలి ఎన్నికల నేపథ్యంలో కోడ్‌ను పక్కాగా అమలు చేయాలని మండల ఎన్నికల అధికారి పప్పల వేణుగోపాలరావు సిబ్బందికి సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో వివిధ శాఖ అధికారుల సిబ్బందితో శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామస్థాయిలో ఉండే ప్రతి అధికారి ఎన్నికల నియామావళి పాటించాలన్నారు. ఎంసీసీ ఎస్.శ్రీనివాసరావు మాట్లాడుతూ.. గ్రామాల్లో ఎన్నికల అధికారులు పర్యటిస్తున్న సమయంలో కోడ్‌ను ఎవ్వరైనా ఉల్లంఘించినట్టు గుర్తిస్తే సంబంధిత సిబ్బందిపై వేటు తప్పదన్నారు. సమావేశంలో స్థానిక ఎస్సై సామంతుల రామారావు, వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

**అధికారులు అప్రమత్తంగా ఉండాలి**

రణస్థలం: ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున అధికారులంతా అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలని తహసీల్దార్ సనపల కిరణ్‌కుమార్ అన్నారు. రణస్థలం ఎన్నికల నోడల్ అధికారి (ఎంపీడీవో) వండాన ధనుంజయరావు ఆధ్వర్యంలో వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులతో ఎన్నికల విధి విధానాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కోడ్ అమల్లో ఉన్నందున రాజకీయ నాయకుల ఫ్లెక్సీలు తొలగించాలని, స్వాతంత్ర్య సమరయోధులు విగ్రహాలు తప్పా రాజకీయ నాయకుల విగ్రహాల ముఖాలు కనబడకుండా కప్పిఉంచాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఎటువంటి రాజకీయ సమావేశాలు నిర్వహించకుండా చూడాలన్నారు. కొత్త పథకాలు ఏమైన ప్రజా ప్రతినిధుల చేతుల మీదుగా పంపిణీ చేయరాదని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి పోలింగ్ కేంద్రాన్ని రణస్థలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేస్తున్నట్టు చెప్పారు. సమావేశంలో ఎచ్చెర్ల ఎన్నికల ఉప తహసీల్దార్ జి.కె.శ్రీనివాసరావు, జె.ఆర్.పురం ఎస్సై జి.రాజేష్ పాల్గొన్నారు.